31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

గురువారం 02 జూలై 2026 పేజీలు : 8

## జిల్లాలో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు

**◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 1 :** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని జూలై 1 నుంచి జూలై 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్‌లను వినియోగించరాదని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ విషయంలో ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తాం

**◆జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూలై 1 :** జిల్లాలో అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ నిబంధనలు మేరకు అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తామని జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ కన్వీనర్, జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్ తెలిపారు. బుధవారం జిల్లా పౌర సంబంధాల కార్యాలయంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించగా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు రిఅప్లయ్ చేసేవారు,నూతనంగా అప్లయ్ చేసేవారు జూలై 5 తేదిలోపు ఆన్లైన్‌లో అప్లికేషన్ చేసుకోవాలని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందని ఈ తేదీలోగా చేసుకున్న దరఖాస్తులను తొరలో జరగబోవు 3వ కమిటీ సమావేశం నిర్వహించి నూతన 2026-28 సంవత్సరంనకు కార్డులు జారీ చేస్తామని కమిటీ తీర్మానించిందన్నారు.2022-24 సంవత్సరానికి జారీ చేసిన అక్రిడేషన్ కార్డులు 22 జూలై 2026 తేదీ వరకు

2లో

## విమర్శలకు అభివృద్ధి పనులతో సమాధానం చెప్తా

**◆జగిత్యాలకు 50 కోట్లతో క్రికెట్ అకాడమీ మంజూరు**

**◆జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, జూలై 1 :** విమర్శలు చేయడమే ఎజెండాగా పెట్టుకున్న వాళ్లతో వాదించడం కంటే అభివృద్ధి పనులతో సమాధానం చెప్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.బుధవారం రాయికల్ మండలం కుమ్మరి పెల్లి గ్రామంలో ఐదు లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు, మైతాపూర్, కుమ్మరపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి చీర కానుకగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 4 జిల్లాలకు క్రికెట్ అకాడమీలు మంజూరు కాగా జగిత్యాల జిల్లాకు క్రికెట్ అకాడమీ మంజూర అయిందని ఇందుకు 50 కోట్ల నిధులతో 16 ఎకరాల్లో క్రికెట్ అకాడమీ క్రీడా మైదానం,కోచ్ లు, అధునాతన సదుపాయాలతో ఏర్పాటు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.రాయికల్ పట్టణం లో 5 కోట్ల తో 16లక్షల లీటర్ల ట్యాంక్,పైప్ లైన్ నిర్మాణం తో ప్రజలకు తాగు నీటి కొరత తీరనుందన్నారు.జిల్లాలో 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ నిర్మాణం పనులు త్వరలో ప్రారంభమవుతాయని 235 కోట్ల తో నిర్మించనున్న ఆసుపత్రి లో 460 పడకలు ఇతర కలుపుకొని మొత్తంగా 730పడకల ఆసుపత్రి అందుబాటులోకి రానుందన్నారు.రాష్ట్రములో అతిపెద్ద దవాఖాన,అత్యధిక డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను నిర్మించగా అత్యధిక ఎస్సీ సబ్ ప్లాన్,ఈజీఎస్ నిధులు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయి అని విమర్శలకు చేసిన అభివృద్ధి సమాధానం అన్నారు.మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ అయింది అని వృత్తి విద్యా కోర్సులు తో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. కేంద్రీయ విద్యాలయం కోసం 5ఎకరాల స్థలం చల్గల్ లో సిద్ధంగా ఉంది.క్యాబినెట్ ఆమోదం తెలపడానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడడం జరిగింది అని తెలిపారు. సహజ వ్యవసాయాన్ని

2లో



## వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం

**◆గాయత్రి బ్యాంక్ సిఈఓ వనమాల శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 1 :** వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని గాయత్రి బ్యాంక్ సిఈఓ వనమాల శ్రీనివాస్ అన్నారు. 73వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని ది గాయత్రి బ్యాంకులో మంగళవారం సహకార పతాకాన్ని ముఖ్య కార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ. 4528.11 కోట్ల వ్యాపారంతో, 9 లక్షల 35 వేల మంది వినియోగదారులతో దక్షిణ భారతదేశంలోనే సహకార బ్యాంకింగ్ రంగంలో రెండో అతిపెద్ద బ్యాంకుగా, కస్టమర్ బేస్‌లో మొదటి స్థానంలో అవతరించామన్నారు. 2000లో జగిత్యాల కేంద్రంగా ఒకే బ్యాంకుగా ప్రారంభమైన గాయత్రి బ్యాంక్ నేడు 86 శాఖలతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి 755 మందికి ఉపాధి కల్పించిందన్నారు. బ్యాంకింగ్ లో అంకె సాంకేతికత కీలకమని, యూపీఐ, ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ, తక్షణ చెల్లింపు వ్యవస్థ, స్వయంచాలక నగదు యంత్రం, జాతీయ స్వయంచాలక చెల్లింపుతో పాటు నూతనంగా ప్రత్యక్ష నగదు బదిలీ వ్యవస్థ, జాతీయ ఎలక్ట్రానిక్ నిధుల బదిలీ సేవలను ప్రారంభించి బ్యాంకు సొంత శాఖ గుర్తింపు సంకేత సంఖ్య జిఎబికె000001 అందుబాటులోకి తెచ్చామన్నారు. పెద్ద వాణిజ్య బ్యాంకులకు ధీటుగా అంకె సేవలతో సహకార రంగంలో అభివృద్ధి సాధిస్తున్నామన్నారు.సభ్యుల ఆర్థిక తోడ్పాటు కోసం

2లో

## ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

**◆కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**◆కళాశాలలకు అవసరమైన వసతులపై ప్రతిపాదనలు అందించాలి**

**◆కమాన్‌పూర్‌లో నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్,జూలై 1 :** ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం మంథనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తనిఖీ చేసి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, బోధనా పరిస్థితులను పరిశీలించారు.అనంతరం మంథని పట్టణంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఆ తర్వాత కమాన్ పూర్ మండలంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్

2లో

## తల్లిదండ్రులు జన్మనిస్తే...
## వైద్యులు పునర్జన్మనిస్తారు



**చురకలు విలేకరి, రాయికల్, జూలై 1 :** తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శశికాంత్ రెడ్డి,డాక్టర్ రజిత,డాక్టర్ సృజన,డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ అనిల్,డాక్టర్ అఖిల,డాక్టర్ ఉదయ్ కుమార్,శ్వేత లను సాల్వాల,మెమోటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్ల నిస్వార్థ,అమూల్యమైన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అనంతరం నూతన లయన్స్ క్లబ్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా జెండా ఆవిష్కరించి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు.పట్టణంలోని ఇటిక్యాల్ క్రాసింగ్ వద్ద ఉదయం డయాబెటిక్ క్యాంపు,నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే,చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా రాయికల్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగస్తులను,చార్టెడ్ అకౌంటెంట్లను సాల్వాల,మెమెంటో తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,చార్టెడ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు,క్లబ్ సభ్యులు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,మచ్చ శేఖర్,దాసరి గంగాధర్, కాటిపెల్లి రామ్ రెడ్డి,కొమ్ముల ఆదిరెడ్డి,నిమ్మల వెంకట్ రెడ్డి,బొడ్గం అంజిరెడ్డి, ఆడెపు రాం ప్రసాద్,మండలోజు శ్రీనివాస్,బొమ్మకంటి నవీన్,కుర్మ సుదర్శన్, సామల్ల సత్యనారాయణ,పులి రమేష్,వాసం రాజేందర్,సిబ్బంది పాల్గొన్నారు.

## విమర్శలకు అభివృద్ధి పనులతో
## సమాధానం చెప్తా

**మొదటి పేజీ తరువాయి...**ప్రోత్సహించే విదంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి చల్గల్ కేంద్రంగా సహజ వ్యవసాయం కోసం ప్రణాళికలు సిద్ధం చేశారని అందువల్లనే కేంద్రీయ విద్యాలయం కోసం స్థలం విషయంలో జాప్యం అయిందని ప్రజలు గమనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, సర్పంచ్ లు తలారి నాగమణి రాజేష్,గుమ్మడి సంతోష్,పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ ఏఎంసి గన్నె రాజిరెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు, నాయకులు కోల శ్రీనివాస్,మొఖిద్, సురేందర్ నాయక్,బెజ్జంకి మోహన్,సామల్ల వేణు,జగన్,నాయకులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు
## మెరుగైన సేవలు అందిస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి...**వ్యాపార రుణాలు, తనఖా రుణాలు,బంగారు ఆభరణాలపై రుణాలు,గృహ రుణాలు తదితర అన్ని రకాల రుణాలను తక్కువ వడ్డీకే అందిస్తున్నామని తెలిపారు. బ్యాంకు అభివృద్ధికి సహకరిస్తున్న భారతీయ రిజర్వు బ్యాంకు, కేంద్ర-రాష్ట్ర సహకార శాఖ అధికారులు, 9 లక్షల 35 వేల వినియోగదారులు, 1 లక్ష 45 వేల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీలత, బోగ రవీందర్, పి.టి.ఎస్. శ్రీనివాస్, సి.హెచ్. కృష్ణా రెడ్డి, ఎం.వి.జె శాస్త్రి, సహకార శాఖ అధికారులు, బ్యాంకు పాలక వర్గం, బ్యాంకు సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టులకు
## అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తాం

**మొదటి పేజీ తరువాయి...**

పొడిగిస్తూ కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేసినట్లు, ఈ నూతన అక్రిడిటేషన్ అప్లికేషన్ లు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అక్రిడేషన్ కార్డుల జారీ విషయంలో కొంతమంది తప్పుడు సమాచారం, ఫేక్ వార్తలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం గమనించడం జరిగిందని, ఇకముందు ఈ విధంగా ఎవరైనా ఇలాంటి చర్యలకు (దుష్ప్రచారం/ ఫేక్ వార్తలు) పాల్పడితే వారిపై కఠిన చర్యలు చట్టపరంగా తీసుకుంటామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

**మొదటి పేజీ తరువాయి...** కార్యాలయ భవనాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత విద్యాసంవత్సరంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కళాశాల యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాలల్లో అదనపు మౌలిక వసతులు అవసరమైతే సంబంధిత ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రతి బూత్స్థాయి అధికారి(బీఎల్వో)తమ పరిధిలోని ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి,వాటిని సక్రమంగా నింపడంలో అవసరమైన సహకారం అందించాలని తెలిపారు.ప్రతి ఓటరు నుంచి తప్పనిసరిగా నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించి,నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.కమాన్పూర్ మండలంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్,మిగిలిన రీనోవేషన్, తుదిదశ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలో కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని తహసీల్దార్ అరిఫొద్దిన్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, కమాన్ పూర్ తహసీల్దార్ వాసంతి, ఏఈ పి.ఆర్.జగదీష్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

**-వెయ్యికి పైగా ఎకరాల్లో నాటేందుకు ప్రణాలికలు**
**-జిల్లాలో ఎరువులకు కొరత లేదు**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, జూలై 01 :** దీర్ఘకాలిక ఆదాయం సమకూరే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పంటల వైవిధ్యం, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అలాగే రైతు వేదికలు, పీఏసీ ఎస్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘ కాలం పాటు ఆదాయం సమకూరుతుందని వివరించారు. జిల్లాకు సరిహద్దులోని సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.వెయ్యిపైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, డ్రిప్, మొక్కలు పంపిణీ చేసే కంపెనీలు సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు.బుధవారం జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి 34 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటామని వెల్లడించారు. గొల్లపల్లిలో రైతు రాజేందర్ రెడ్డి 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారాని తెలిపారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో దృష్ట్యా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు. యూరియా కావలసిన రైతులు ఫెర్టిలైజర్ యాప్ లో



తమ వివరాలు నమోదు చేసుకుని కొనుగోలు చేయాలని పిలుపు నిచ్చారు. రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద సహాయకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు.రైతులు ఆందోళన చెందవద్దని ,వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల చెరువు ఆక్రమణల తొలగించాలి

**-ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 1 :** హుజురాబాద్ పట్టణంలోని గుండ్ల చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురైందని, రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ వెంటనే చెరువు విస్తీర్ణం సర్వే చేసి ఆక్రమణలతో తొలగించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గుండ్ల చెరువు ఆక్రమణకు గురైనందువల్ల వర్షాకాలంలో వరదలు జమ్మికుంట



రోడ్డు వైపు వస్తున్నాయని, రైతులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం గుండ్ల చెరువు హద్దులు నిర్ణయించాలని కోరారు. విలువైన భూములు ప్రత్యేక గురైతుంటే విచార యంత్రాంగం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంతికి ఈ మేరకు ఆయన వినతిపత్రం సమర్పించారు. గుండ్ల చెరువును సర్వే చేయించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

# ఘనంగా డాక్టర్ ఎస్. ఎమ్. హుస్సేని (ముజీబ్) జన్మదినం

## -అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ



**చురకలు ప్రతినిధి హైదరాబాద్, జులై,01 :** టీఎన్‌జీఓస్ సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎమ్. హుస్సేని (ముజీబ్) రాబోయే జన్మదినం (జూలై 10, 2026) సందర్భంగా అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేయడంతో పాటు పాఠశాల అవసరాల కోసం ఒక అల్మారీను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎస్.ఎమ్.హుస్సేని (ముజీబ్) స్వయంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనివ్వడం వారి విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న టీఎన్‌జీఓస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, జిల్లా కార్యదర్శి కూరాడి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్. ఎమ్.హుస్సేని (ముజీబ్) ఉద్యోగుల సంక్షేమంతో పాటు అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.ఆర్. రాజ్‌కుమార్, బి.శంకర్, వైదిక్ శ్రేష్ట, ముఖీమ్ ఖురేషి, శ్రీధర్, చంద్రశేఖర్, సుదర్శన్ గౌడ్, సత్యనారాయణ, సుమన్, వహీద్, ముస్తఫా, అబ్బాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ట్రస్ట్ ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగ బిడ్డలందరూ విద్యను అభ్యసించాలి : ఎంఆర్పీఎస్ నాయకులు



**చురకలు విలేకరి ఎండపల్లి మండలం, జూలై 1 :** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన “GO TO VILLAGE 40 డేస్” కార్యక్రమంలో భాగంగా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంఆర్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు దుమల గంగారాం మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాదిగ సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని, ప్రతి మాదిగ బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించి అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ సాధన కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆశయాలను సాకారం చేయాలంటే విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే జూలై 7న జరిగే ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి మాదిగవాడలో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షుడు బోనగిరి కిషన్, మండల కార్యదర్శి ఎనగందుల సంతోష్, అంబారిపేట గ్రామ శాఖ అధ్యక్షుడు అరెల్లి అనిల్, వార్డు సభ్యుడు చెన్న అంజయ్యతో పాటు ఎంఆర్పీఎస్ నాయకులు లింగంపల్లి చిన్నయ్య, సాగర్, వేణుగోపాల్, భూమయ్య, గౌరయ్య, లింగయ్య, రాజయ్య, వేణు, సాయి జస్వంత్, వినోద్, శంకరయ్య, అభిలాష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతయుతంగా పనిచేసే

# అధికారి సేవలు చిరస్మరణీయం



## -మెట్‌పల్లి సిఐ సురేష్ బాబు

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (01) :** బాధ్యతయుతంగా పనిచేసే అధికారుల సేవలు చిరస్మరనియం నిలిచిపోతాయని జగిత్యాల జిల్లా మెట్ పల్లి సిఐ సురేష్ బాబు అన్నారు. ఈసందర్భంగా పోలిస్ శాఖలో ఎఎస్ఐగా పనిచేసిన అంజనేయులు పదవివిరమణ సన్మణ కార్యక్రమం ఇబ్రహింపట్నం ఎస్ఐ నవిన్ కుమార్ మండల కేంద్రంలోని దర్మరస్వామీ కళ్యాణ మండపంలో ఎర్పాటు చేయగా సిఐ, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ 37సంవత్సరల సుదిర్గా కాలం లో అనేక సేవలందిస్తు ప్రజల కు చెరువయ్యరన్నారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హరేంద్రనాథ్, మదన్, అడెల్లు కానిస్టేబుల్ సంతోష్, కిరణ్ కుమార్, చైతన్య, చక్రపాణి, మహేందర్, కీర్తి, కవిత తదితరులు పాల్గొన్నారు.



### డాక్టర్ సంజయ్ నాయకత్వంపై

# విశ్వాసంతో పార్టీలో చేరికలు



## - బి ఆర్ ఎస్ గుటికి వేములకుర్తి ఉపసర్పంచ్ మల్లయ్య, వార్డు సభ్యులు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (01) :** భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నాయకత్వం కు అకర్షితులై ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామ ఉపసర్పంచ్ బర్మా మల్లయ్య, వార్డు సభ్యులు బెల్లాల లస్యగోడిసెల రమ్యలు బుధవారం మెట్‌పల్లి బిఆర్ ఎస్క్యాంపు కార్యాలయంలోకాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బిఆర్ఎస్ కండువాలు కప్పి ఆహ్వా నించారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ పార్టీపై ప్రజల్లో ఉన్న నమ్మకం, నాయకత్వంపై విశ్వాసం తో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి నోముల లక్ష్మరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అసతి పెద్ద రాజం, పుప్పాల నర్సయ్య, మహిళా నాయకురాలు గుండ భవ్యశ్రీ, నేమురి ఉశన్న, పల్లి పెద్ద పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ

### -మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జులై,01 :** కోరుట్ల పట్టణ 8వ వార్డులో రూ. 3.50లక్షల నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ స్థానిక వార్డు కౌన్సిలర్ గంగాధర్‌తో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రతి వార్డు లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ తోట గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రమేష్, పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బి యల్ ఓల సమావేశం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ, యామపుర్, ఫకిర్ కోండాపుర్, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో గ్రామ పంచాయతీ కార్యలయాలలో బుధవారం బియల్ ఓ లతో సమావేశం జరిగింది. ఓటర్ లిస్టులో రెండు పేర్లు ఉంటే ఒకటి తొలగించడం, డెత్ అయితే తీసివేయడం, ఒకటే చోట ఓటును ఉంచుకోవడం, ఓటరు రెండు రెండు చోట ఓటు హక్కు కలిగి ఉంటే ఒకచోట ఓటు రెండు చోట ఓటు ఉంటే ఒకచోట అక్కడి డిక్లరేషన్ ఫామ్‌ను తీసుకువచ్చి ఎక్కడైతే ఓటరుగా చేర్చుకోవలను కుంటే అక్కడ ఇన్యుమరేషన్ ఫామ్‌ను తీసుకొని వచ్చి ఒక చోటనే ఓటర్లు నమోదు చేయించుకోవటం కోసం సమావేశం జరిగింది. ఈకార్యక్రమం లో అయాగ్రామల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు ల సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, బియల్ ఓలు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ, యామపుర్, ఫకిర్ కోండాపుర్, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో బుధవారం జాతీయ డాక్టర్ ల దినోత్సవం ఘణంగా జరిగింది. ఈసందర్భంగా గ్రామంలోని ఆర్ యం పి, పియంపి ప్రాక్టీసు చేసెవారిని, ఎఎన్ఎంలను గ్రామలలో శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అయాగ్రామల సర్పంచ్‌లు గ్రామస్తులు పాల్గొన్నారు.

### కస్తూర్బా పాఠశాలలలో

# మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 1 :** కస్తూర్బా పాఠశాలలలో మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యాలలో చేపడుతున్న మరమ్మత్తు (సివిల్) పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇప్పటికే 7 కస్తూర్బా పాఠశాలల్లో మరమ్మత్తు పనులు పూర్తయ్యాయని, మిగిలిన 7 పాఠశాలల్లో జరుగుతున్న పనులను నిర్దేశిత గడువు లోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి కె. రాము, జిల్లా ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.


## గొల్లపెల్లి మల్లవ్వ సేవలు చిరస్మరణీయం



**చురకలు విలేకరి,జగిత్యాల,జూలై 1 :** నిరంతరం సమాజ సేవకు అంకితమై అన్నదాతగా పేరుగాంచిన గొల్లపెల్లి మల్లమ్మ సేవలు చిరస్మరణీయం గా ఉంటాయని ప్రముఖ రచయిత, గాయకులు మురళి మధు అన్నారు. బుధవారం స్థానిక వర్తక సంఘం వేదికలో గానకోకిల కళానికేతన్ జగిత్యాల అధ్యక్షుడు గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మకు నీరాజనం కార్యక్రమంలో మల్లమ్మ చిత్ర పటానికి పులమాలలు వేసి రెండు నిముషాలు మౌనం వహించి నివాళులుర్పించారు. గాయకులు మురళి మధు, శోభ,జూపాక తిరుపతి ఆలపించిన అమ్మ పాటలు అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు,గాయనీ మణి శోభ, కంచి కిషన్, డాక్టర్ వాసాల శ్రీధర్,గొల్లపెల్లి రాజ్ కిషోర్, రాజ్ గోపాల్, లక్ష్మణ్ గౌడ్, రాజేంద్రప్రసాద్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,భాగ్యలక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

# కెజిఆర్ స్కూల్‌లో వైద్య శిబిరం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 1 :** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని కెజిఆర్ హైస్కూల్లో అర్జున్ చిల్డ్రన్, మెటర్నిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. గుండేటి అర్జున్ పిల్లల వైద్య నిపుణులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసి, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. గుండేటి అర్జున్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని వైద్యులు సూచించారు. చిన్నపిల్లల్లో తరచుగా కనిపించే వ్యాధులు, వాటి నివారణ చర్యలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు పలుసూచనలు చేశారు. పాఠశాల యాజమాన్యం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన అర్జున్ చిల్డ్రన్, మెటర్నిటీ హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, హాస్పిటల్ సిబ్బంది, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్.ఎస్.శ్రీనివాస్**




**చురకలు ప్రతినిధి,జగిత్యాల,జూలై 1 :** క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్. ఎస్.శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అనంతారం గ్రామంలో బుధవారం డిజిటల్ మొబైల్ ఎక్స్ రే మిషన్ తో క్షయ నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన ఎక్సేమిషన్ సాయంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎక్సే తీసి వెంటనే క్షయ నిర్ధారణ చేపడుతున్నామన్నారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తేమడ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని రవీనా మహేశ్, వైద్యాధికారి సౌజన్య, పంచాయతీ కార్యదర్శి వెంకట్, హెచ్ ఓ జగదీశ్వర్, పిహెచ్ఎస్ ఎస్తేరు, ఎస్టీస్ శ్రీనివాస్, రేడియోగ్రాఫెర్స్ వికాస్, ఎల్టీ బెనర్జీ, హెల్త్ అసిస్టెంట్లు రాజేందర్,రవీందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం

**-ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్**



**చురకలు విలేకరి, ఖమ్మం,జూలై 01 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ ఆదేశాల మేరకు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రెహానా బేగం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు, ప్రముఖ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, ప్రముఖ స్త్రీలవైద్య నిపుణులు డాక్టర్ రాజకుమారి విచ్చేశారు.వీరంతా TWJF H 2843 యూనియన్ సభ్యులతో కలిసి, అర్బన్ పార్క్‌లో పలు రకాల మొక్కలను నాటారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, వైద్య నిపుణులు మొక్కలు నాటిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్య సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజానికి ఆరోగ్యం ఎంత ముఖ్యమో, ప్రకృతి ఆరోగ్యంగా ఉండటం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. కోటి మొక్కల ప్రదాత, పద్మశ్రీ వనజీవి రామయ్య పుట్టినరోజు కూడా ఇదే రోజు కావడం, ఆయన జన్మదినం సందర్భంగా మేమంతా ఇక్కడ మొక్కలు నాటే భాగ్యం కలగడం ఎంతో గర్వంగా ఉంది.డాక్టర్ రెహానా బేగం, డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు వైద్యులు నిరంతరం రోగుల సేవలో బిజీగా ఉన్నప్పటికీ, జర్నలిస్టుల పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం ముందుకు రావడం అభినందనీయమని TWJF H-2843 యూనియన్ సభ్యులు కొనియాడారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్,డాక్టర్ రాజకుమారి మాట్లా డుతూ,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున లేదా ముఖ్యమైన రోజుల్లో ఒక మొక్కనైనా నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.

**జర్నలిస్టుల సామాజిక బాధ్యత**

టిడబ్ల్యూజే ఫ్ హెచ్-2843 యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ, నగేష్,ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, టీడబ్ల్యూజేహెచ్ 2843 వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య దిశానిర్దేశంలో కేవలం జర్నలిస్టుల సంక్షేమమే కాకుండా,సామాజిక బాధ్యత గా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలి పారు.జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, కార్యవర్గ సభ్యులు ఓరుగంటి కిరణ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వందనపు సామ్రాట్ గుప్తా, కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ఉపేందర్, చెరుకు మల్లి సతీష్,జిల్లా సంయుక్తకార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, కప్పల మధు గౌడ్, మీరా, ప్రెస్ క్లబ్ కార్యదర్శి మల్లెల శిల్ప చౌదరి, స్వాతి, రమాదేవి, ప్రజా జ్యోతి విలేకరులు,పి.శ్రీనివాస్, నాగబాబు, డి.శ్రీనివాస్, బి.శ్రీను, బి.రాధాకృష్ణ, రామకృష్ణ బాబు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, అర్బన్ పార్క్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీలక్ష్మీ నరసింహా న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పునః ప్రారంభం



**చురకలు విలేకరి,జగిత్యాల,జూలై 1 :** జగిత్యాల పట్టణంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ నరసింహా న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బోగ శ్రావణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆరోగ్య రంగంలో ఇలాంటి ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఆముదరాజు,పూదరి శ్రీనివాస్,గంగాధరి మధు పాల్గొన్నారు.

# భైంసాలో నిర్వహించిన ఫిర్యాదులకు విశేష స్పందన

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 01 :** ఆర్జిదారుల నుంచి వినతులు జిల్లా ఎస్పీ.జానకి షర్మిల స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారుల కు ఆదేశించారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో నిర్మల్ జిల్లా ఎస్పీ. జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదుల రోజు కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆర్జిదారుల వినతులను ఓపికగా ఆలకించిన ఎస్పీ,ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి,బాధితులకు సత్వర




న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.ఫిర్యాదు దారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడిన ఎస్పీ,ప్రతి వినతిపై వ్యక్తిగత పర్యవేక్షణతో చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఫిర్యాదు రోజు సందర్భంగా వచ్చిన కుటుంబ వివాదాలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు.పరస్పర అవగాహన కల్పించడంతో కొన్ని కుటుంబాలు తిరిగి కలిశాయి.నిర్మల్ వరకు ప్రయాణించా ల్సిన అవసరం లేకుండా భైంసాలోనే కౌన్సిలింగ్ సౌకర్యం కల్పించినందుకు బాధితులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. గత ఫిర్యాదు రోజుల్లో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎస్పీ సమీక్షించారు.పెండింగ్‌లో ఉన్న ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిష్కరిం చాలని,బాధితులకు పారదర్శకంగా న్యాయం అందేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రజలకు సత్వర, పారదర్శక,నాణ్యమైన పోలీసు సేవలు అందించడం నిర్మల్ పోలీసుల ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.జానకి షర్మిల పేర్కొన్నారు

# జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్ -30 అమలు

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 01 :** ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు,ఊరేగింపులు,బహిరంగ సభలు నిర్వహించరాదనీ జిల్లా ఎస్పీ.జానకి షర్మిల తెలిపారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల భద్రత మరియు ప్రజా ప్రశాంతత దృష్ట్యా 01 జూలై 2026 నుంచి 31 జూలై 2026 వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్-30అమలులో ఉంటుందని ఎస్పీ.జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సెక్షన్-30 అమలులో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు,ధర్నాలు, నిరసన కార్యక్రమాలు,బహిరంగ సభలు,





సమావేశాలు లేదా ప్రజలు అధిక సంఖ్యలో గుమికూడే కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఎటువంటి చర్యలకు పాల్పడినా,లేదా ముందస్తు అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులు,పాల్గొన్న వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా, సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం,వదంతులు,మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు,సందేశాలు,వీడియోలు లేదా ఇతర అభ్యంతరకర సమాచారాన్ని ప్రసారం చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని, ఏదైనా సభ,సమావేశం లేదా ఇతర బహిరంగ కార్యక్రమాన్ని నిర్వహించా లనుకుంటే సంబంధిత పోలీసు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసి అనుమతి పొందిన తర్వాత మాత్రమే నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# ఆక్రమణదారు నుంచి నా భూమిని రక్షించాలి

**-మంత్రి శ్రీధర్ బాబు ఈ విషయంలో చొరవ తీసుకోవాలి**

**-అధికారులకు మొరపెట్టుకుంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు బడితెల రామయ్య**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 1 :** తన ఇంటిని అనుకుని ఉన్న తన సొంత స్థలాన్ని మారుపాక రమేష్, అనే వ్యక్తి దురాక్రమణ చేసి తనను చంపుతానని బెదిరిస్తున్నాడని బడితెల రామయ్య (83) సంవత్సరాల రిటైర్డ్ ఉపాధ్యాయుడు వృద్ధుడు మొరపెట్టుకున్నాడు.బుధవారం మంతిని డివిజన్ ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తాను మంథని మునిసిపల్ పరిధిలోని పోచమ్మవాడలో నివసిస్తున్నానని, తన ఇంటికి దక్షిణం వైపు నివాసం ఉంటున్న వ్యక్తి తన భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేసి గోడలు, గేటు ఏర్పాటు చేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన స్థలాన్ని దురాక్రమణ చేసి అక్రమ నిర్మాణం చేపట్టిన వ్యక్తిపై అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆయనని నిస్సాహాయతను వ్యక్తం చేశారు. తాను ఎవరితోనూ ఎన్నడు వివాదములు కలిగిలేనని అలాంటి తనపై వారు దురుసుగా ప్రవర్తించడం తనను మానసిక ఒత్తిడికి గురిచేస్తుందని ఆయన తెలిపారు. ఆక్రమణదారుని చర్యల వలన తన స్థిర నివాసానికి గోడ పగుళ్లు వచ్చి నీరు లోపలికి ప్రవహి స్తుండడం ఇబ్బందిగా మారిందన్నారు. తనను మారినాయుధాలతో బెదిరించిన విషయమై ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ విషయంలో గతంలో మానవ హక్కుల సంఘమును సంప్రదించగా వారు జిల్లా




ఎస్పీ మంథని సీఐని అక్కడికి వెళ్లి సమస్య పరిష్కరించమని చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. తన స్థలంలో పైప్ లైన్ తీసాడని అలాగే అక్రమంగా గోడ నిర్మించి గేటు పెట్టా డని మున్సిపల్ అధికారులు నిర్ధారించి నప్పటికీ సమస్య పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తన స్థలాన్ని ఆక్రమణదారుని చెర నుంచి విడిపించి తనకు అప్పగించాలని సంబంధిత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు తాను ఎదుర్కొంటున్న మాసిక ఆవేదనకు పరిష్కారం చూపాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్.మంథని ఆర్డిఓ, ఎమ్మార్వో,మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఈ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు. చొరవ తీసుకొని నా భూమిని నాకు ఇప్పించగలరని బాధితుడు బడితెలా రామయ్య, కోరారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో భోజనం చేసిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి,నిర్మల్,జూలై, 01 :** జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యత,పరిశుభ్రత, నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ లో అందిస్తున్న ఆహారం రుచికరంగా,నాణ్యతతో ఉందని నిర్వాహకులు,సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.ప్రజలు,అధికారులు, ఉద్యోగులకు ప్రతిరోజూ పరిశు భ్రమైన వాతావరణంలో,నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.క్యాంటీన్‌లో పరిశుభ్రత ప్రమాణాలను నిరంతరం పాటిస్తూ, సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని ఆదేశించారు.భోజనం అనంతరం కలెక్టర్ యూపీఐ ద్వారా భోజనానికి సంబంధించిన చెల్లింపును స్వయంగా చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు,కిషోర్ కుమార్,డీఆర్‌డీఓ విజయలక్ష్మి,ఇతర జిల్లా అధికారులు,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో భోజనం చేశారు.

## ఎరువుల దుకాణంలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 01 :** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో శ్రీ సాయినాధ్ విత్తనాలు ఎరువుల దుకాణంలో బుధవారం టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా దుకాణంలోని స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులు, ఇన్వాయిసులను పరిశీలించారు. అలాగే రైతులకు విక్రయించే విత్తనాల ఎక్స్‌పైరీ తేదీలను తనిఖీ చేసి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.వ్యవసాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా ఎరువులు,విత్తనాల విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ తనిఖీల్లో ఎల్లారెడ్డిపేట మండల వ్యవసాయ అధికారి కె. రాజశేఖర్ మరియు ఎల్లారెడ్డిపేట మండల ఎండి రజాక్ సాహితీ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పాల్గొని దుకాణం రికార్డులను పరిశీలించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందేలా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## సూపరిండెంట్‌కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 1 :** పెద్దపెల్లి జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీధర్ కు సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయనను కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఇటీవలే మళ్లీ పెద్దపల్లిలో పోస్టింగ్ పొందడం ఇక్కడి ప్రజల అదృష్టంగా భావిస్తున్నాను అని జబ్బార్ ఖాన్ అన్నారు. పేద ప్రజలకు సేవ చేయడంలో డాక్టర్ శ్రీధర్ పెట్టింది పేరు అని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి డాక్టర్ శ్రీధర్ అని పేద ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని కోరారు.

# పంటల మార్పిడిపై ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదర్శం

**-తన సొంత పొలంలో మూడు ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన ఎమ్మెల్యే**

**-రైతును రాజు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం**

**-ఆయిల్ ఫామ్ తోటల పెంపకంతో అధిక లాభాలు**

**-యూరియా కొరత లేకుండా 25 వేల మెట్రిక్ టన్నుల నిల్వలు**




**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్ జూలై 1 :** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామంలో గల తన సొంత పొలం 3ఎకరాలలో ఎమ్మెల్యే విజయ రమణారావు ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి శ్రీకారం చుట్టారు. కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మూడు ఎకరాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పంటల మార్పిడి గురించి రైతంగానికి సూచించడమే కాకుండా తానే స్వయంగా ఆయిల్‌ఫామ్ తోటలను పెట్టి ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా అత్యధికంగా సాగు చేసే నియోజకవర్గం పెద్దపల్లి నియోజకవర్గం అని అన్నారు. 2.47 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేసి రాష్ట్రంలోనే రికార్డు సృష్టించిన నియోజకవర్గంగా పెద్దపెల్లి నిలిచిందన్నారు. మార్క్ఫెడ్ ద్వారా రాష్ట్రంలో ఒక పెద్దపల్లి నియోజకవర్గంలో 31వేల మెట్రిక్ టన్నుల మక్కలు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు యూరియా కొరత లేకుండా ఇప్పటికే 25వేల మెట్రిక్ టన్నుల యూరియాను నిల్వలు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా అవసరమైతే యూరియాను తెప్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మాటల్లోనే తప్ప చేతల్లో మాత్రం రైతులకు ఎలాంటి ఉపయోగపడటం లేదన్నారు. వడ్లు,మక్కల కొనుగోలులో రాష్ట్రానికి ఎలాంటి చేయూత అందించడం లేదని అన్నారు. అయోధ్య నిర్మాణంలో జరిగిన బాగోతం బిజెపి కి చరిత్రలో మాయని మచ్చగా నిలుస్తోందన్నారు. దేశ ప్రజలు ఈ విషయంలో ముక్కున వేలేసుకుంటున్నారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఒంటరి మహిళలకు పూర్తి సబ్సిడీతో ఆయిల్ ఫామ్ మొక్కలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు,అగ్రికల్చర్ జిల్లా అధికారులు, తహసిల్దార్,ఆయిల్ ఫార్మ్ సిబ్బంది కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు సర్పంచ్ లు పాల్గొన్నారు.

# ప్రజలకు సౌకర్యవంతమైన సేవలను అందించడమే ఎంఐఎం లక్ష్యం

**-59వ డివిజన్లో కొత్త రేషన్ షాపు ప్రారంభించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూలై 01 :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యం, 59వ డివిజన్ ప్రజల సౌలభ్యం కోసం, ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం, ఎంఐఎం కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, పర్మినెంట్ కొత్త రేషన్ షాపు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. బుధవారం నగరంలోని 59వ డివిజన్ ముకరంపుర లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ షాపును గులాం అహ్మద్ హుస్సేన్, కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్ తో కలిసి డివిజన్ పెద్దల సమక్షంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కుల, మతాలకు తేడా లేకుండా, 24గంటలు సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఖుబా మస్జీద్ వద్ద పెద్ద సైడ్ డ్రైనేజీ ఎత్తును పెంచి బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలో పనులను ప్రారంభిస్తామని చెప్పారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నగరంలోని ముస్లిం డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున కొనసాగిస్తామని చెప్పారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ రేషన్ షాపు 462 కుటుంబాలకు, 150 క్వింటాల్ల బియ్యం డివిజన్లో షాపు ఉంటే సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఈ పర్మినెంట్ రేషన్ షాపును ప్రజలు ప్రభుత్వ సేవలను సులభంగా వినియోగించుకోవాలని కోరారు. 24 గంటలపాటు ప్రజలకోసం సేవచేసే నాయకుడి పనితనమే ఈ రేషన్ షాపు సాధించిన మాజిద్ హుస్సేన్ గొప్పతనం అన్నారు. ఇలాంటి నాయకత్వలక్షణాలు ఎంఐఎం పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో 59వ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని చెప్పారు. తాను ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ గా డివిజన్ ప్రజల సంక్షేమం కోసం 24 గంటల పాటు సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎంఐఎం పార్టీ కృషితో, నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో, డివిజన్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మసూద్ అలీ, సాబీర్, ఇసాఖ్, జావిద్, నవాబ్, జహురుల్లా, ఫైసల్, హమీద్, బాబా, ఇక్బాల్, ఇంతియాజ్, తయ్యబ్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి చొరవతో బస్సు షెల్టర్‌కు ఏర్పాట్లు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 1 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు చొరవతో కమాన్ పూర్ ఎక్స్ రోడ్ వద్ద నూతన షెల్టర్ కు శ్రీకారం చుట్టారు. దాని యొక్క సామాగ్రి బుధవారం రాగ కమాన్ పూర్ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు రంగు సత్యనారాయణ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత చాలా రోజులుగా బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురికాగా ఈ విషయమై రంగు సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రాష్ట్ర మంత్రి ప్రత్యేక నిధులతో 13 లక్షల రూపాయలను విడుదల చేయగా అట్టి బస్సు షెల్టర్ సామాగ్రి బుధవారం కమాన్ పూర్ క్రాస్ రోడ్ కు చేరింది. దీంతో ఆ సామాగ్రిని స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పరిశీలించారు. ఆయన వెంట నాయకులు సయ్యద్ ఇక్బాల్, గుండారం వార్డు సభ్యుడు బొడ్డు రవి, కమాన్ పూర్ వార్డు సభ్యులు పచ్చునూరి రాజ్ కుమార్, ముధం కొమురయ్య, తదితరులు ఉన్నారు.

## బాలాజీ స్వీట్ హౌస్‌లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ

**-నిర్వాహకుడిపై కేసు నమోదు**



**చురకలు ప్రతినిధి, సిరిసిల్ల,జూలై 01 :** సిరిసిల్ల పట్టణంలోని బాలాజీ స్వీట్ హౌస్ లో ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష సిరిసిల్ల మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీ చేశారు తనిఖీ సమయంలో తెరిచి ఉంచిన కలాకంద్  రసమలై వంటి పాల ఆధారిత స్వీట్లు కారా బూంది వంటి పదార్థాలు కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నందున నాశనం చేయడం జరిగిందని నిబంధనల ఉల్లంఘన కింద బాలాజీ స్వీట్ హౌస్ నిర్వాహకుడి పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## రైతు భరోసా నిధుల విడుదల

**-సిరిసిల్లలోని జిల్లా రైతు వేదిక నుంచి రైతులతో కలిసి వర్చువల్ విధానంలో హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, జూలై 01 :** రైతు భరోసా ఖరీఫ్ సీజన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని హైద్రాబాద్ లోని శిల్పా కళా వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం హాజరయ్యారు. రైతు భరోసా నిధులు విడుదల చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట వద్ద ఉన్న జిల్లా రైతు వేదిక నుంచి రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వర్చువల్ విధానంలో హాజరయ్యారు. జిల్లాలోని 1,28,048 మంది రైతులకు రూ.149 కోట్ల 49 లక్షలు సంబంధిత బ్యాంక్ ఖాతాల్లో విడతల వారీగా జమ కానున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, తహసీల్దార్ ఎస్ మహేష్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో పాల్గొన్న సూపర్వైజర్లకు, ఎన్యూమారేటర్లకు రెమ్యూనరేషన్ చెల్లించాలి

**- జిల్లా పరిపాల అధికారికి టీఎస్ యుటిఎఫ్ వినతిపత్రం**



**చురకలు విలేఖరి,జగిత్యాల, జూలై, 01 :** బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత కు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జనగణన 2027 లో పాల్గొన్న సూపర్వైజర్ లకు, ఎన్యూమరేటర్ లకు రెమ్యూనరేషన్ వెంటనే మంజూరు చేయాలని,అదే విధంగా మే, జూన్ మాసంలో పనిచేసిన జనగానణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు అందజేయాలని జిల్లా పరిపాల అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవేల శ్యాంసుందర్,అంబటి భూమేశ్వర్, కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్ దాసరిజయంత్ కుమారులు పాల్గొన్నారు.

### నర్మాల ఎగువ మానేర్ ప్రాజెక్టులో

# పేరుకుపోయిన పూడికతీత చేపట్టాలి


**-ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించిన నర్మాల ప్రాజెక్టు పరిరక్షణ సమితి**



**చురకలు ప్రతినిధి, సిరిసిల్ల జులై 01 :** సిరిసిల్ల జిల్లాలో చరిత్రాత్మక ఎగువ మానేరు ప్రాజెక్ట్ దశాబ్దాల చరిత్ర కలిగి ఉంది ఈ ప్రాజెక్టు సరైన నిర్వహణ లేక శిధిలావస్థకు చేరుకోవడంతో దానిపై ఆధారపడిన రైతాంగం 18 వేల ఎకరాలు నష్టపోయే ప్రమాదం ఉందని గతంలో వచ్చిన వరదల కారణంగా ప్రాజెక్టు కింది భాగంలో ఉన్న ఆప్రాన్ పూర్తిగా కొట్టుకుపోయిందని దీనివల్ల ప్రాజెక్టు పునాదులకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని యుద్ధ ప్రాతిపదికన అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆప్రాన్ నిర్మాణం చేపట్టవలసిన అత్యవసరం ఏర్పడిందని అలాగే ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల సమయంలో ప్రవాహ ఉధృతిని తగ్గించడం అవసరమైన నీటి తోట్లు శాస్త్రీయంగా నిర్మించాలని గొలుసుకట్టు కాలువలు శిధిలమైనవి వాటిని పునః ద్దరించాలని కాలువలకు ఉన్న షెటర్లు తుప్పు పట్టి విరిగిపోయి ఉన్నందున వాటిని మార్చాలని కాల్వలకు గండ్లు పడకుండా ఇరువైపులా ప్రతిష్టమైన లైనింగ్ బంధభస్తు పనులు చేపట్టాలని మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్ల దశాబ్దాలు గా కురుస్తున్న వర్షాలు ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరుతున్న మట్టి ఇసుక కారణంగా ప్రాజెక్టులోకి సగానికి పైగా పూడిక పేరుకుపోయిందని పూడిక తీయాలని స్థానిక రైకంగం ఆందోళన చెందుతుందన్నారని మానవతా దుకృతంతో నర్మాల ఎగువ మానేర్ లో పూర్తిస్థాయిలో నీటిని వినియోగించుకోవడం కోసం ప్రాజెక్ట్ లో పూడిక తీయడంతో పాటు మరమ్మత్తు పనులు చేపట్టాల్సిందిగా కమిటీ ప్రతినిధులు ఆది శ్రీనివాస్‌కు విజ్ఞప్తి చేశారు, ఆదిశ్రీనివాస్ ను కలిసిన వారిలో నర్మాల ప్రాజెక్ట్ పరి రక్షణ సమితి కన్వీనర్ గుఃటి వేణు కో కన్వీనర్ లు చాకలి రమేష్ , బొజ్జ కనకయ్య, మార్వాడి సుదర్శన్ చెన్నమనేని పురుషోత్తం రావు, బండారి బాల్ రెడ్డి, చెక్కపల్లి శ్రీనివాస్, గడ్డం వరలక్ష్మీ, లు కలిసి వినతిపత్రం అందజేశారు.

# వైద్యుల పరిరక్షణ భాద్యత ప్రజలదే

**-జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఇంచార్జి సూపరిండెంట్ విజయ్ రెడ్డి**
**-సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవం వేడుకలు**




**చురకలు విలేకరి, జగిత్యాల,జులై 1 :** వైద్యుల పరిరక్షణ భాద్యత ప్రజలదేనని, ప్రాణాలు పణంగా పెట్టి సేవాలందిస్తున్నామని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఇంచార్జి సూపరిండెంట్ విజయ్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి(పాత బస్ స్టాండ్)లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాలజిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు ప్రభుత్వ డాక్టర్లు విజయ్ రెడ్డి, వెంకటేష్, ప్రవీణ్,నవీన్,అచ్యుత్, శ్రీపతి,ముదసిర్,పద్మ,స్వేతలను,ప్రయివేటు డాక్టర్స్ మోహన్ రెడ్డి,హేమంత్, విక్రమ్, వేణు,నితిన్,అమిత్,వేణుగోపాల్ రెడ్డి,విశాల్, సురేందర్,ఫనీశ్రీద్ర, నిర్మల, ప్రసాద్‌లను మెమంటోలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది, హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్ళని అమ్మ జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మ నిస్తారని, కరోనా మహ్మమారి నుండి ప్రాణాలు లెక్క చేయక డాక్టర్లు అందించిన సేవలను కొనియాడారు.ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేపట్టడం హర్షణీ యమన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం,ఆర్. ఎం. పి.రాష్ట్ర అధ్యక్షులు రాజ్ గోపాల్ చారి, సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రకాష్ రావు, ఎం డి. యా కూబ్, పుప్పాల నర్సింగా రావు,ప్రభుత్వ అస్పత్రి డాక్టర్లు, నర్సింగ్, వైద్య సిబ్బంది, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, టీ బీసీ జేఏసీ, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల్ని పరామర్శించిన నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 1 :** మాజీ ఎంపీపీ కొరకొప్పుల నీరజ తులసి రామ్ గౌడ్‌ను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం గుండె శస్త్రచికిత్స అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న తులసి రామ్ గౌడ్‌కు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష ఉమ్మడి కమాన్పూర్ మండల మాజీ ఎంపీపీ కొరకొప్పుల నీరజ తులసి రామ్ గౌడ్ ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ముత్తారం మండల మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ఆయన నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా పరామర్శించారు.ఈ సందర్భంగా తులసి రామ్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న చొప్పరి సదానందం, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని ప్రజాసేవలో మునుపటిలాగే చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.ఈ పరామర్శ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య పటేల్, ప్రజా నాయకుడు బర్ల శ్రీనివాస్, పన్నూరు మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, కాళేశ్వరం దేవస్థాన కమిటీ సభ్యులు కాటం సత్యం, నాగేపెల్లి మాజీ ఉప సర్పంచ్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్,రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, యువజన నాయకుడు మార్కొండ సంతోష్ గౌడ్ పంజాల రాకేష్ గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

## బలపం పట్టాల్సిన చేతులు

## పలుగు పారపట్టిన విద్యార్థులు

**-విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్న వైనం**



**చురకలు విలేకరి,మల్లాపూర్,జూలై 1 :** బలపం పట్టాల్సిన చేతులు పలుగు పారపట్టిన విద్యార్థుల అభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయుల బోధనలు మల్లాపూర్ మండలంలో చర్చాశంగా మారింది. వివరాల్లోకి వెళ్లితే మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గోసాయిపల్లిలో ఉపాధ్యాయులు విద్యార్థులతో బలపం పట్టి అక్షరాలు తీర్చిదిద్దాల్సిన వారు పాఠశాల మౌలిక వసతుల కోసం వెట్టి చాకిరి చేయిస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన ఉపాధ్యాయులు, మౌలిక వసతుల కల్పన కోసం విద్యార్థులను వినియోగించుకోవడం ఉపాధ్యాయుల బోధనపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పాఠశాల మౌలిక వసతులకు ప్రభుత్వం నిధులు మంజూరు అయ్యినప్పటికి పనులు సరిగ్గా జరగకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ప్రభుత్వాదికారులు స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆయిల్ పామ్ నర్సరీని సందర్శించిన జిల్లా ఉద్యాన అధికారి



**చురకలు విలేకరి,గొల్లపల్లి,జూలై 1 :** మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో లోహియా ఎడిబుల్ అయిల్స్ కంపెనీ వారు ఏర్పాటు చేసిన ఆయిల్‌పామ్ నర్సరీని జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి కట్ట లత సందర్శించి నర్సరీలో పెంచుతున్న ఆయిల్ పామ్ మొక్కల పెంపకానికి సంబంధించి పలు సూచనలు చేశారు,జిల్లా రైతులకు నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలను అందించాలని కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని మన జిల్లాలో ఆయిల్ పామ్ నాటిన రైతుల తోటల్లో గెలల దిగుబడి రావడం ప్రారంభం అయిందని రైతుల ఖాతాలోకి డబ్బులు కూడా జమ అవుతున్నాయని రైతులు ఆయిల్‌పామ్‌తోటలు పెట్టుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు.ఉద్యాన అధికారి ఐలయ్య,కంపెనీ,హెచ్ఈఓ అన్వేష్ పాల్గొన్నారు.

## సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూలై 1 :** కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోగురి నాగ భూషణ్ రెడ్డి, గోగూరి మహిపాల్ రెడ్డి, బండ రవీందర్ రెడ్డి, కొండూరు రాజేష్, సర్పంచ్లు గడ్డం జీవన్ రెడ్డి, కడారి మల్లేశం, మహేశ్, శ్రీనివాస్ రెడ్డి, ముత్యం రెడ్డి, గంగరావు, తిరుపతి, హుస్సేన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, చింతపండు ఐలయ్య, అనుమల్ల అజయ్ రెడ్డి, పాపిరెడ్డి, అజయ్ గౌడ్, రాఘవ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**-గ్రామసభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి**

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత**



**చురకలు విలేకరి, బీర్పూర్, జూలై 1 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు.బుధవారం సారంగాపూర్ మండలం పెంబట్ల,బీర్పూర్ మండలం కండ్లపెల్లి గ్రామాల్లో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు,అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయి లో పరిశీలించి పలుసూచనలు చేశారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని,ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు.ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి,వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా బీర్ పూర్ మండలంలోని నేదునూరు గ్రామంలో భూముల రీ-సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సంబంధిత సిబ్బంది, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జూలై 1 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కోరుట్ల పట్టణం కేంద్రంలో బీఎల్ వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్ వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ హకీమ్, సంబంధిత సిబ్బంది, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల వెల్డింగ్ యూనియన్

# అధ్యక్షునిగా మహమ్మద్ నయీమ్ ఎన్నిక




**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై,01 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో వెల్డింగ్ యూనియన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించగా యూనియన్ సభ్యులు ఓటింగ్ ద్వారా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎన్నికల ఫలితాల ప్రకారం అధ్యక్షుడిగా మహమ్మద్ నయీమ్, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఇమ్రాన్, కార్యదర్శిగా ఎం.ఏ. కలీం, జాయింట్ సెక్రటరీగా ఎం.డి. ఆసిం, ఖజాంచీగా మహమ్మద్ ముబీబ్ ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా అయూబ్ ఖాన్ ఎన్నిక కాగా, బాడీ సభ్యులుగా షకీల్ ఖాన్, మహమ్మద్ చాంద్ భాయ్, మహమ్మద్ ఆరిఫ్, మహమ్మద్ రియాజ్, సయీద్ పాషా, మహమ్మద్ సాజిద్, ఫిరోజ్ ఖాన్, మహమ్మద్ ఇమ్రాన్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన వెల్డింగ్ యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ నయీమ్ కు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన యూనియన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వెల్డింగ్ రంగ కార్మికుల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికలు సామరస్యపూర్వకంగా ప్రశాంత వాతావరణంలో జరగడంపై యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

# వేగంగా పూర్తి చేసుకోవాలి



**-ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-సిరిసిల్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**చురకలు విలేఖరిరాజన్న సిరిసిల్ల,జూలై 01 :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 33వార్డులో నాగుల లక్ష్మి,నాగుల మనోహర్ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి.. హౌసింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కూలీలను,ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్‌ను అందుబాటులో పెట్టుకొని పనుల్లో వేగం పెంచాలని తెలిపారు.హౌసింగ్ అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు,డీఈ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గడపకే సంక్షేమం...



**-ప్రతి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**చురకలు విలేఖరి వీణవంక జూలై 01 :** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజాసేవలో ముందుంటున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం వీణవంక తో పాటు రెడ్డి పల్లి, చల్లూరు,హిమ్మత్ నగర్, ఘన్ముక్ల తదితర గ్రామాలలో లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి ఇంటి వద్దకే అందజేస్తూ, బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధైర్యం చెప్పారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.ప్రజల అవసరాలకు వెంటనే స్పందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను నేరుగా ప్రజల గడపకు చేర్చడంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.